
# భర్త

– ఉప్పల సూరిశ్రీనివాసరావు



**నే**ను ఆఫీసు నుండి ఇంటికి వస్తూ ఇంటికి సమీపిస్తుండగా మా ఇంటి వద్ద జనం గుమిగూడి ఉండటం కనిపించింది. వేగంగా ఇంటికి సమీపించాను. ఏదో జరగరాని ఘోరమే జరిగి వుంటుందని అక్కడ పరిస్థితి చూస్తే అర్థం అయ్యింది. నా గుండె విపరీతంగా కొట్టుకోవటం మొదలుపెట్టింది.

అక్కడ ఉన్న వాళ్ళంతా మా ఇంటి చుట్టుపక్కల వాళ్ళే. నన్ను చూస్తూనే వాళ్ళు ప్రక్కకు తప్పుకున్నారు. మా అమ్మ, నాన్నగారు గుమ్మం ముందర నిలబడి ఉన్నారు. ఇంటి తలుపులు వేసేసి బయట గొళ్ళెం పెట్టి ఉంది.

ఏమయ్యిందన్నట్టు నాన్న గారి వైపు చూశాను. ఆయనకు నా చూపుల్లోని అర్థం తెలిసినా ఏమీ చెప్ప లేనట్టుగా తలొంచుకున్నారు. అమ్మవైపు చూశాను. అదే పనిగా కళ్ళు ఒత్తుకుంటూ తలొంచేసుకుంది అమ్మ కూడా. అమ్మ, నాన్నగారే కాకుండా ఆ ఇంటిలో మరో మనిషి కూడా ఉండాలి. ఆ మనిషి నా భార్య. ఆమెకోసం నా కళ్ళు వెదికాయి. ఆమె అక్కడ కనిపించ లేదు. ఆమె అక్కడ కనిపించకపోవటం అమ్మ ఏడ్వటం చూసి నా పరిస్థితి ఇంకా దిగజారిపోయింది.

నా భార్యకి ఏమయ్యింది? కొంపదీసి నా భార్య కాని ఏదైనా అఘాయిత్యం చేసుకుందా!?

అదే అయ్యి ఉంటుంది. పక్కింటి పిన్నిగారు, ఎదురింటి సుబ్బారావు మావయ్య కూడా నన్ను చూసి ఏమి చెప్పలేక తలొంచుకున్నారు. ఈసారి నా గుండె కొట్టుకోవటం మాని గర్భంలోకి జారిపోయింది.

ఇంతలో మా ఇంటి దొడ్డి వైపు నుంచి మరికొంత మంది వచ్చారు. వస్తూనే ''వెనుక తలుపులు కూడా వేసేశాం. ఇప్పుడు వాడు మనకి పూర్తిగా దొరికినట్టే'' అంటున్నారు నాన్న గారితో.

వీధి తలుపులు, దొడ్డి వైపు తలుపులు బయట నుండి వేశారంటే లోన ఎవడో దొంగ ఉండి ఉంటాడు. పట్టపగలే వాడు ఇంట్లో దూరాడంటే వాడు ఖచ్చితంగా ఘరానా దొంగే అయి ఉంటాడు. వాడిని విడిచి పెట్ట డానికి వీల్లేదు. నా భార్యకు ఏమి అయి ఉండదు అని తెలిసిన ఆనందంతో పాటు, దొంగ ఏమి దోచుకోకుండా దొరికిపోయాడనే ఆనందం తోడై నా గుండె యథాస్థానానికి చేరుకుంది.

ఆ ఉత్సుకతతో అన్నాను ''తలుపులు తియ్యండి నాన్నగారూ. వాణ్ని పోలీసులకు పట్టిద్దాం''.

క్షణకాలం ఏమి చెప్పాలో తెలియనట్టు నా వైపు చూసి తర్వాత అన్నారాయన ''.... మీ అత్త గారికి, మామ గారికి కబురంపాను. వాళ్ళు కూడా వచ్చాక తలుపులు తీద్దాం.''

మా అత్తోరిల్లు కూడా ఊళ్ళోనే. వాళ్ళది మరో వీధి. ఊళ్ళో సంబంధం చేయటానికి అమ్మకు ఇష్టం లేకపోయినా నాన్న గారే పట్టుపట్టి నాకు పెళ్ళి చేశారు. కట్నం కూడా బాగానే ఇచ్చారనుకోండి. నా పెళ్ళి జరిగి పది నెలలు కావస్తూంది. నా భార్యలో ఇంకా కొత్త వధువు తాలూకు గుర్తులు పోలేదు.

ఇంతకీ తలుపులు తియ్యటానికి మా అత్తమామలు రావటానికి సంబంధం ఏమిటో నాకు అర్థమయి చావటం లేదు. లోనున్న దొంగను మా అత్తమామలు, బంధువులు కూడా చూడాలా!!

అమ్మ నా వైపు చూస్తూ మరీ ఎక్కువ చేసింది ఏడుపు. ప్రతి చిన్న విషయానికి కూడా అమ్మ ఏడవటం ఒక్కటే మార్గం అనుకొంటది. అందుకే అమ్మ దగ్గరగా వెళ్ళి భుజాలు పట్టుకొని అనునయంగా అన్నాను ''ఊరుకో అమ్మ ఇప్పుడేమయ్యిందని...''

నా మాట పూర్తి కాకుండానే అమ్మ పెద్దగా చెప్పింది. ''ఏమయ్యిందంటావేంట్రా నీ కాపురం మంట కలిసిపోతేను. ఈ ముదనష్టపు సంబంధం ముందు నుండి వద్దని ఎంతగా మొత్తుకున్నా విన కుండా నీ గొంతు కోసార్రా మీ నాన్న.''

''ఇది ఇలాంటిదనుకొన్నామా! లక్షణంగా కాపురం చేసుకుంటుందనుకున్నాను. రేపు నేను గుటుక్కుమంటే ఊళ్ళో సంబంధం చేస్తే ఒంటిగాడైన నా కొడుక్కి బావమర్దులు తోడుగా ఉంటారని ఆశపడ్డాను. అందుకే తగిన శాస్తి జరిగింది మనకి'' అంటూ నాన్న గారు కూడా నా దగ్గరకు వచ్చారు.

లక్షణంగా కాపురం చేసుకోకుండా నా భార్య ఏం చేసింది?

''వాడి గొంతు కొయ్యటం ఏంటే అక్కా. వాడేమన్నా ఆడపిల్లా? మగాడు. మరో పెళ్ళి చేసుకుని నిక్షేపంలా ఉంటాడు'' పక్కింటి పిన్నిగారు అమ్మతో అంటోంది.



## చిక్కవమ్మా 'చిలూ!'

—అని అంటున్నారు మనీషా కోయిరాలని ఫ్రెండ్సంతా! ఈ మధ్యకాలంలో బాగా లావయిన మనీషా, ఇహలాభం లేదని డిజైనర్ షాహీద్ అమీర్‌తో కలిసి బీచ్‌లో జాగింగ్ చేయడం మొదలెట్టింది (అన్నట్టు షాహీద్‌కి ఇదే గొడవట), మొదలెట్టిన జాగింగు పూర్తికాకముందే, రొప్పుతూ కూలబడిపోయింది బీచ్‌లో. పాపం మనీషా. **అంతా అక్కడితే ఐపోలా!** తన 'ఎగో' కూడా అడ్డొచ్చిందనుకుంటా, మళ్ళీ జాగింగ్ మాటెత్తనే లేదు. అయితే 'స్లిమ్'గా అవ్వాలన్న కోర్కెమాత్రం చావలా! ప్రస్తుతం 'డైట్' మీద రకరకాల పుస్తకాల్ని తిరగేస్తోంది మనీషా కోయిరాల!

''బంగారంలాంటి పిల్లోడికి ఇలాంటి రాత రాశాడు భగవంతుడు. ఇది దాపురించింది'' జనంలోంచి మరో ఆవిడ ఎవరో అన్నది.

ఇంత మంది ఇన్ని అంటున్నా నాకు సంపూర్ణంగా అర్థం కావటంలేదు. నా భార్య చనిపోయిందా! లేక బ్రతికే ఉండి ఏదైనా చెయ్యకూడని పని చేసిందా!!

ఇంక సస్పెన్స్ భరించే గుండె ధైర్యం నాకు లేదు.

అందుకే అడిగాను ''నా భార్య ఏం చేసిందని మీరంతా అలా మాట్లాడుతున్నారు?''

''ఏం చేసిందా? ప్రపంచంలో ఏ భార్య చెయ్యని, చెయ్యబోని, చెయ్యకూడని గొప్ప ఘనకార్యం చేసింది. పట్టపగలు అత్తోరింటిలోనే రంకు మొగుడితో కులికే ధైర్యవంతురాలు నీ పెళ్ళాం...''

ఇంకా ఏదో చెపుతున్నారు. కాని అవేమి నాకు వినిపించటంలేదు. సిగ్గులొలుకుతూ అరవిరిసిన పారిజాతంలా స్వచ్ఛంగా ఉండే నా భార్య అలా చేసిందా?! నేను జీర్ణం చేసుకోలేక పోతున్నాను. రోజూ నన్ను లాలించి, ప్రేమించి, పూజించే నా హృదయ రాణి అలా ఎందుకు చేసింది? ఆమెకు ఏమి తక్కువ చేశానని నాకింత ద్రోహం చేసింది?

''పెళ్ళికి ముందు నుండి వీళ్ళిద్దరికి సంబంధం ఉండి ఉంటుంది. అలా సంబంధం లేకపోతే ఇంతగా బరితెగించదు.'' నా భార్య జీవితాన్ని రీసెర్చి చేసినట్టు ఎవడో అంటున్నాడు.

నా తల నరికేసినట్టుగా వుంది. అమ్మ, నాన్నగారి పరిస్థితి కూడా అలాగే ఉంది. కుటుంబ గౌరవం మంట కలసిపోయాక మేం ఎలా బ్రతికేది? పెళ్ళికి ముందు నుండే వేరే అతనితో సంబంధం ఉండి ఉంటే నన్నెందుకు చేసుకొన్నట్టు? అతనితోనే లేచిపోయి ఉండాల్సింది. ఇప్పుడు మాతో ఉత్తము రాలిగా ఎందుకా నటన? నాలో అన్నీ ప్రశ్నలే. నా నరాల్లో కంగారుపోయి కోపం చోటుచేసుకుంది. పల్లెటూరు అవటం వల్ల అంతకంతకు జనం గుమికూడటం ఎక్కువ అవుతోంది.

వంశ గౌరవం పోయినందుకు తల పట్టుకొని కూర్చున్న తండ్రి.

ఏం చేయాలో తెలియక ఏడుస్తున్న తల్లి.

లోన పరాయి పురుషుడితో నా భార్య.

పిచ్చెక్కే పరిస్థితిలో ఉన్న నేను.

అందరూ మా వంక జాలిగా చూస్తున్నారు. అంతలో లబోదిబోమంటూ నా అత్తమామలు, బావమర్దులు వచ్చారు. కబురు తీసుకు వెళ్ళిన వ్యక్తి అప్పటికే అంతా చెప్పటంతో వాళ్ళు వచ్చిన వెంటనే తలుపు వద్దకు వెళ్ళి ''ఒసే ముండా ఎంత పని చేశావే. మమ్మల్ని మాటలు అనిపించటానికి, తలవంపులు తెచ్చి చంపటానికి పుట్టి ఉంటావు. రా బయటకు, నిన్ను నిలువునా నరికి పారేస్తాం...'' అంటున్నారు.

''అసలెలా జరిగింది'' నా బావమర్ది అడిగిన దానికి పక్కింటాయన చెప్తున్నాడు. ''మీ బావ గారు ఆఫీసుకు వెళ్ళారు. వాళ్ళ నాన్న, అమ్మగారు కలసి గుడికి వెళ్ళారు. అలా వాళ్ళు బయటకు వెళ్ళడం అతను లోనికి రావటం జరిగింది. అయితే లోగడ చాలా సార్లు ఇలా జరుగుతూనే ఉంది. ఈ వేళ అతను లోపలికి వెళ్ళిన కొంత సేపటికి గుడికి వెళ్ళిన వీళ్ళు వచ్చేశారు. తలుపులు కొడితే ఇంకేముంది? వాడు లోపలి నుండి పారిపోవటానికి సిద్ధంగా ఉన్నాడు. నేను కూడా వాళ్ళకు సాయం వచ్చి బయట తలుపులు బిగించా.''

''ఇంకెందుకు తలుపులు తియ్యండి. వాళ్ళమ్మ, నాన్న, అన్నలు వచ్చారు కదా! కూతురి నిర్వాకం చూస్తారు'' ఆ జనంలోంచే ఎవరో అన్నారు.

ఒక కాపురం పోవటానికి రంగం సిద్ధమయ్యింది.

ఇలాంటి ఈ పరిస్థితిలో నా భార్య ముఖం ఎలా ఉంటుందో చూడాలనిపిస్తోంది. ఎంతగా నటించింది. పెళ్ళిపీటల మీద నుండి నటించడం మొదలుపెట్టింది. కాదు కాదు పెళ్ళి చూపుల నుండే నటించడం మొదలు పెట్టింది. ఆమె చూపుల్లో ఎంత లాలిత్యం ఉంటుంది. ఎంత ప్రేమను ప్రస్ఫుటం చేస్తాయా కళ్ళు. ఆ ముఖంలో ఎంతటి అమాయకత్వం తొణికిసలాడుతుంది.

నమ్మకం అనే పదానికి అర్థంలేకుండా చేసింది. 'స్త్రీ' మనసులో ఒకర్ని పెట్టుకొని మనువులో మరొకరితో నటించగలదా!!

'ఓహ్ మైడియర్ సంజూ డియర్ నీ నటనకి హేట్సాఫ్.'

'నీ సముఖంలో ఒక్కొక్క రాత్రి నేను స్వర్గపుటంచుల వరకు విహరిస్తున్నప్పుడు నాకంటే అదృష్టవంతుడు ఈ ప్రపంచంలో లేడు అనుకుంటూ ఉండే వాడిని. ఈ క్షణం నా కంటే దురదృష్టవంతుడు ఎవడున్నాడు ఈ ప్రపంచంలో!

నిన్ను నా ప్రాణం అనుకున్నాను. ప్రపంచంలోని సంపద అంతా నీలోనే ఉందని, నీ తోడిదే నా జీవితం అని, జీవిత చరమాంకం వరకు నీతోనే కలిసి జీవించాలని ఎన్నెన్నో కలలుకన్నాను. అవి అన్నీ కల్లలు చేశావు. ఇప్పుడు నిన్ను వదిలేయాలి. నీవు అతనితో కలిసి వెళ్ళిపోతావు. నేను ఒంటరిగా మిగిలిపోతాను. ఈ మాత్రం దానికే నాతో ఈ పెళ్ళి ఎందుకు? ఈ ఆత్మవంచన ఎందుకు?

నీ మెడలో మూడు ముళ్ళు వేయటానికి బదులు మరో ముడిని అదనంగా వేశాను. నేను పెళ్ళి కంగారు

లో అలా చేయలేదు. కావాలనే నేను నాలుగు ముళ్ళు వేశాను. కలశంలో ఉంగరాన్ని ఇద్దర్నీ చేతులుపెట్టి తియ్యమన్నప్పుడు, అది ముందు నాకు దొరికితే నువ్వు ఓడిపోవటం ఇష్టంలేక నీ చేతికి ఆ ఉంగరాన్ని అందించాను. ఏడడుగులు నడవటానికి బదులు మరో ఏడు అడుగులు అదనంగా నడిచాను. పూబంతి విసిరినప్పుడు, కాలుతొక్కినప్పుడు నువ్వు కందిపోతావని ఎంత సున్నితంగా స్పృశించానో తెలుసా! నాలుగు ముళ్ళుని తెంచుకుని పదునాల్గు అడుగుల్ని దాటుకుని నువ్వు వెళ్ళిపోతావు.

ఇంతకీ నీ కడుపులో పెరుగుతున్న నాలుగు నెలల పసిగుడ్డు ఎవరి ప్రతిరూపం. నాదా! అతనిదా!! నీవు నెలతప్పావని నా చెవిలో ఆ వార్త చెప్పినప్పుడు ఎంతగా సంతోషించానో నీకు తెలుసా? ఈ విశ్వాన్ని జయించిన ఏకఛత్రాధిపతిలా ఫీలయ్యాను.

ఆమె నా ఎదురుగానే ఉన్నట్టు నా ఆలోచనలు సాగించటం నాకే సిగ్గుగా ఉంది. అలా నేను నొచ్చుకుంటూ ఉండగానే తలుపులు తెరిచారు. లోపల దృశ్యం కళ్ళు విప్పార్చి చూశాను.

ఒక అపరిచితుడు నిలబడి ఉన్నాడు. అతని ప్రక్కన నా భార్య. ఆమె కళ్ళు ఇప్పుడు నా వైపు చూడటం లేదు. తప్పు చేసినట్టు నేలచూపులు చూస్తోంది.

ఇప్పటి వరకు ఇది నిజంకాదని ఎక్కడో నా మనసు మారుమూల ఉన్న నమ్మకం కాస్తా లోన ఆ దృశ్యం చూసి అదృశ్యం అయిపోయింది.

ఆ అపరిచితుడి బట్టలు భయం వల్లో మరెందుకో చెమటతో తడిచిపోయి ఉన్నాయి. అతన్ని తలుపు తీసిన వెంటనే మా బావమర్ది వేగంగా లోనికి వెళ్ళి కాలర్ పట్టుకొని బయటకు లాగి తన్నటం మొదలు పెట్టాడు. అతనికి తోడు చుట్టూ ఉన్న వాళ్ళు కూడా కొట్టటం మొదలుపెట్టారు.

''ఆగండి'' అన్నాను గట్టిగా. కొట్టటం ఆపి నా వైపు చూస్తుండి పోయారంతా.

నేను అతని దగ్గరగా వెళ్ళి అడిగాను. ''నువ్వు నా భార్య సుధను తీసుకుపోయి కాపురం చేయించుకుంటావా?''

అతను సమాధానం చెప్పలేదు. తలొంచుకున్నాడు. ఆ మౌనానికి అర్థం సుధను తన వెంట తీసుకు వెళ్ళటానికి ఇష్టంలేదనే అందరూ గ్రహించారు. వెంటనే సుధ వైపు చూశాను. నా చూపులో చాలా అర్థాలున్నాయి. దెబ్బతిన్న దానిలా సుధ ముఖం తిప్పేసుకుంది.

ఆ జనంలోంచి మళ్ళీ ఎవరో అన్నారు ''వీడు కాపురాలు చెడగొట్టటానికి వచ్చినవాడు, తీసుకువెళ్ళి కాపురాలు చేయించుకోటానికి కాదు. కొట్టండి వెధవని. కొట్టికొట్టి పోలీసులకి అప్పజెప్పండి.''

అతని మీద మళ్ళీ కొట్టటానికి పడ్డారు. వాళ్ళని ఆపి అతనితో చెప్పాను. ''ఇక్కడి నుండి వెళ్ళిపో. ఇంకెప్పుడూ ఈ ఛాయలకు రాకు?''

నేను చెప్పిన దానికి ఆశ్చర్యపోయారు వాళ్ళంతా. అతను జనంలోంచి దారి చేసుకుంటూ వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిన వెంటనే మా అత్తగారు సుధను జుట్టుపట్టుకుని వంచి కొట్టటం మొదలుపెట్టింది. ఆమెకు నా మామగారు, బావమర్దులు తోడయి కొట్టుకుంటూ వాళ్ళింటి వైపు ఈడ్చుకుంటూ తీసుకుపోతున్నారు.

అంతవరకు స్పృహ లేనట్టుగా నిలబడి ఉన్న అమ్మ నాన్న గారు వాళ్ళను ఆపి సుధ బట్టలు, సూట్‌కేసు, ఆమె తెచ్చిన కట్నం తాలూకు పొలం దస్తావేజులు బయటపడేసి తెగేసి చెప్పారు ''మీకు మాకు ఎలాంటి సంబంధం లేదు. ఇవి పట్టుకొని పొండి'' అని.

వాళ్ళు వెనక్కి వచ్చి అవి తీసుకుని వెళ్ళిపోతున్నారు.

''వెధవ సంత. రోతని తీసుకు వచ్చి ఇంట్లో పెట్టుకొన్నాం. పీడ విరగడయ్యింది'' అంటోంది అమ్మ.

నేను ప్రేక్షకుడిలా చూస్తుండి పోయాను.

తెలిసీ తెలియని వయసు వల్ల తప్పు చేసి తన జీవితం నాశనం చేసుకుంది నా భార్య. ఇప్పుడు ఆమెను తీసుకు వెళ్ళి ఏం చేస్తారు? నరికి పోగులు పెట్టి నరకం చూపిస్తారేమో! మా పెళ్ళి ఎంత అట్టహాసంగా చేశారో చెప్పలేం. ఆకాశం అంత పందిరి, భూదేవంత పీట వేసి చేశారు. అలా చేసిన పెళ్ళి ఇప్పుడు పెటాకులు అయిపోతే ఎవరికి మాత్రం కోపం రాదు. భర్తగా నేను బ్రతికి ఉండగానే నా భార్యను హింసిస్తారు వాళ్ళు.

ఎందుకో నా మనసు ఆ జరిగే సన్నివేశాన్ని ఊహించలేకపోతోంది. ఆమెను హింసించటానికైనా, హితవు చెప్పటానికైనా ఆమె మీద పూర్తిగా అధికారం నాకే ఉన్నాయి. ఆమెను కన్న వాళ్ళైనా దానికి అర్హులు కాదు.

సుధ వాళ్ళు కొట్టే దెబ్బలకు రోదిస్తోంది. ఆమెను వాళ్ళు ఈడ్చుకు పోతున్నారు. అప్పటికే వీధి మలుపు వరకు వెళ్ళిపోయారు వాళ్ళు.

''సుధా!'' నా నోటినుండి పెద్దగా వెలువడింది ఆ కేక.

ఆ కేకకు ఎక్కడి వాళ్ళు అక్కడే నిలబడిపోయారు. పరుగున సుధ వద్దకు వెళ్ళాను. ఆమె వివశురాలై చూస్తుండి పోయింది. అవమానంతో కుంచించుకు పోయింది. ఆమెను ఆ పరిస్థితిలో వదిలి నా మానాన నేను ఉండిపోతే నేను ఆమె భర్తను ఎలా అవుతాను?

ఇంటి నుండి, ఆ ఊరు నుండే వెళ్ళిపోవటానికి స్థిరంగా నిశ్చయించుకుని ఆమె చేతిని నా చేతిలోకి తీసుకుని నడవటం మొదలుపెట్టాను.

నా కుటుంబం, ఈ సమాజం నన్ను ఒక చేతకాని వాడిగా అనుకున్నా ఫర్లేదు. నా భార్య నాకు కావాలి.

మేము ట్రైన్ ఎక్కిన గంటవరకు ఏమీ మాట్లాడని సుధ పశ్చాత్తాపంతో మొదటిసారిగా కిటికీలోంచి బయటకు చూస్తూ అడిగింది.

''తప్పు చేశానని తెలిసి కూడా నన్ను ఎందుకు క్షమించారు.''

''భర్తంటే భరించువాడు కాబట్టి'' చెప్పి ఆమె ముఖాన్ని నా వైపు తిప్పుకున్నాను.

మమ్మల్ని మరో ప్రపంచంలోకి తీసుకు పోవటానికి ట్రైన్ వేగంగా పరుగులు తీస్తూనే ఉంది.

## 'తెలుగు హీరోయిన్ల' కొరత

తెలుగు సిన్మాలకి కథల కొరత. సర్వం గ్లామర్ మయం. కీప్‌ఫిట్ పాఠాలే నేటి చిత్రాలు. అందుకే గావల్ను తెలుగు అమ్మాయిలెవరూ అంతగా మక్కువ చూపట్లేదు. హీరోయిన్లంతా బాలీవుడ్‌నించో, మరో భాషనించో దిగుమతి అవుతున్నారెక్కువగా. పరభాషా హీరోయిన్ల ప్రాబల్యం బాగా పెరిగింది. అంజలా జవేరి, కౌసల్య, రచన, సంఘవి, సిమ్రాన్, రోషిణి, పూజ, సాధిక, మహిమ, దీప్తి భట్నాగర్, మోనిక బేడి, సాక్షి శివానంద్ – ఇప్పటికీ తమ సంగతేంటన్నది 'తెలుగులో' చెప్తారు. ఇప్పుడు కొత్తగా లయ 'స్వయంవరం'తో, శ్రద్ధ 'ఫిల్మ్‌నగర్'తో పరిచయం అయితే, పూజ 'హలో ఫ్రెండ్'తో, చంద్రశ్రీ, ఊర్మిలు 'విచిత్రం'తో పరిచయం అయ్యారు. వీరిలో ఎవరూ 'తెలుగు' తెలిసిన వారే లేరు ప్చ్!

